క్లుప్తంగా

రేపు 'భూ భారతి'పై అవగాహన సదస్సు

మంగపేట: మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈనెల 21న జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర అధ్యక్షతన భూ భారతి చట్టంపై మండలంలోని రైతులకు, ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు తహసీల్దార్ తోట రవీందర్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం భూసమస్యల సత్వర పరిష్కారం కోసం నూతనంగా అమలులోకి తెచ్చిన భూ భారతి చట్టంపై మండలంలోని రైతులు, ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సును నిర్వహించనునట్లు తెలిపారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

రామప్ప టెంపుల్ బ్యూటిఫుల్



వెంకటాపురం(ఎం): రామప్ప టెంపుల్ బ్యూటిఫుల్‌గా ఉందని జపాన్ దేశస్తులు హైరోకేల్, హారు కొనియాడారు. శనివారం మండలంలోని చారిత్రాత్మక రామప్ప దేవాలయాన్ని వారు సందర్శించి రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టూరిజం గైడ్ వెంకటేష్ రామప్ప ఆలయ విశిష్టత గురించి వివరించగా రామప్ప శిల్పాకళాసంపద బాగుందని కొనియాడారు.

పెట్రోల్ బంక్ ప్రారంభం

ములుగు రూరల్: మండలంలోని జాకారం సమీపంలో నూతన పెట్రోల్ బంక్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్యతో కలిసి శనివారం ప్రారంభించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వంగ రవి, భగవాన్‌రెడ్డి, సుమన్‌రెడ్డి, పల్లె జయపాల్‌రెడ్డి, మామిడిశెట్టి కోటి, బాదం ప్రవీణ్‌కుమార్, చాంద్‌పాషా పాల్గొన్నారు.

చోరీకి పాల్పడింది ఇద్దరే..

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని సైక్లివిజన్ డిజిటల్ కంట్రోల్ రూమ్‌లో సెటాప్ బ్యాక్సులు చోరీకి పాల్పడింది ఇద్దరే అని ఎస్సై తాజొద్దీన్ శనివారం తెలిపారు. ఈ మేరకు రామన్నగూడెం గ్రామానికి చెందిన రాఘవ, పండులపై కేసు నమోదు చేశామన్నారు. వారి వద్ద నుంచి బాక్సులు రివకరీ చేయడంతోపాటు మరింత విచారణ చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

అడవిపంది దాడిలో రైతుకు గాయాలు



గాయపడిన రైతు వెంకటనారాయణ

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఓడవాడ ప్రాంతానికి చెందిన రైతు బొగ్గుల వెంకటనారాయణపై శనివారం అడవి పంది దాడి చేయడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి.. వెంకటనారాయణ మానసపల్లి శివారులో మిర్చి కల్లంలో పనిచేస్తుండగా ఒక్కసారిగా అడవిలో నుంచి పంది వచ్చి దాడి చేసింది. దీంతో ముఖం, ఇతర ప్రాంతాల్లో తీవ్రంగా గాయాలు అయ్యాయి. ఈ విషయం గమనించిన సమీపంలో ఉన్న రైతులు, కూలీలు ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు.

నిద్రిస్తుండగా పైనుంచి వెళ్లిన గుర్తు తెలియని వాహనం

- మృతి చెందిన లారీ డ్రైవర్

మంగపేట: మండలంలోని చుంచుపల్లి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ఎదుట లారీ ముందు నిద్రిస్తున్న లారీ డ్రైవర్ పైనుంచి గుర్తు తెలియని వాహనం వెళ్లడంతో శనివారం మృతి చెందినట్లు ఎస్సై టీవీఆర్ సూరి తెలిపారు. ఎస్సై కథనం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరుజిల్లా అమరావతి మండలం గిడుగు గ్రామానికి చెందిన కుంబ గోపి(25) అనే లారీ డ్రైవర్ ఇసుకను లోడు చేసుకుని వెళ్లేందుకు మండలంలోని వాడగూడెం గోదావరి ఇసుక క్వారీకి శుక్రవారం వచ్చాడు. రాత్రి కావడంతో చుంచుపల్లి వద్ద గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ఎదుట లారీ ఆపుకుని లారీ ముందు ముందు నిద్రిస్తున్నాడు. గుర్తుతెలియని వాహనం అతడి పైనుంచి వెళ్లడంతో గాయపడిన ఆయనను ములుగు ఆస్పత్రికి 108లో తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి మావయ్య కొజ్జ బుల్లెయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

పరామర్శ

ములుగు రూరల్: మండలంలోని పత్తిపల్లి గ్రామానికి చెందిన పోరిక సదర్‌లాల్ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ శనివారం పరామర్శించారు. సదర్‌లాల్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట గ్రామ కమిటీ అధ్యక్షుడు దారవత్ సారయ్య, మండల నాయకులు ఉన్నారు.

ఇసుక లారీలతో తిప్పలు

- నిత్యం ట్రాఫిక్ జాం
- ఎగిసిపడుతున్న దుమ్ము
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



రాజుపేటలో ప్రధాన రోడ్డుపై నిలిపిన లారీలతో ట్రాఫిక్ జాం

మంగపేట: మండలంలో ఇసుక లారీల రాకపోకలతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని రమణక్కపేటతో పాటు పొరుగున ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, పినపాక మండలాల్లోని ఐదు గోదావరి ఇసుక క్వారీల నుంచి మండలం మీదుగా వందలాది లారీలు వరంగల్, హైదరాబాద్ వంటి నగరాలకు ఇసుకను తరలిస్తున్నాయి. ఒక్కో క్వారీ నుంచి సుమారు 150 నుంచి 200 వరకు లారీలు మండలం మీదుగా రాత్రిపగలు రాకపోకలను కొనసాగిస్తున్నాయి. ఆయా ఇసుక క్వారీల నుంచి వచ్చే లారీలను కాంటా పెట్టేందుకు మండలంలోని రాజుపేట, చుంచుపల్లి, కమలాపురంలో రోడ్డుపై నిలుపుతున్నారు. దీంతో తరచుగా ట్రాఫిక్ జాం అవుతుండటంతో రోడ్డుపై వచ్చి పోయే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి తోడు నిత్యం జనసంచారంతో రద్దీగా ఉండే రాజుపేట, మల్లూరు, కమలాపురంలో రోడ్డుపై ఇసుక లారీల వేగానికి భరించలేని దుమ్ము వస్తోంది. అలాగే జిల్లా సరిహద్దులోని బ్రాహ్మణపల్లి నుంచి కమలాపురం వరకు 22 కిలోమీటర్ల మేర 10 గ్రామాల మధ్య నుంచి ఏటూరునాగారం–బూర్గంపాడు ప్రధాన రహదారి ఉండటంతో రోడ్డుకు ఇరువైపులా దుమ్ము వస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక లారీల వేగానికి వివిధ రకాల పనులపై ప్రధాన రోడ్డు దాటేందుకు ప్రజలు భయంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని దాటాల్సిన పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఇసుక లారీలను రోడ్డుపై నిలుపకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే దుమ్ము ఎగిసి పడకుండా నీటిని చల్లించాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

ఐటీడీఏలో ఈఎస్ఎస్ రద్దు?



ఏటూరునాగారంలోని ఐటీడీఏ కార్యాలయం

ఏటూరునాగారం: స్వయం ఉపాధితో ఎదగాలని గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఎకనామికల్ సపోర్ట్ స్కీం(ఈఎస్ఎస్)ను రద్దు చేసినట్లు సమాచారం. గత ప్రభుత్వాలు అడపతడప ఈఎస్ఎస్ కింద యూనిట్లను ఇస్తూ అభివృద్ధిలోకి తెచ్చేది. ఇప్పుడు ఆ స్కీంను రద్దు చేయడంతో గిరిజనులు బెంబేలు ఎత్తుతున్నారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ) ద్వారా నిరుపేదలైన గిరిజన నిరుద్యోగులకు స్వయం ఉపాధి కింద బతుకు దెరువును చూపించేందుకు 25 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఎకనామికల్ సపోర్ట్ స్కీంను నిలిపివేయడంతో నిరుద్యోగులు, యూనిట్లు మంజూరైన లబ్ధిదారులు సైతం దిగ్భ్రాంతికి గురవుతున్నారు. వారికి యూనిట్ మంజూరు అయినట్లు మేసేజీలు వస్తున్నాయే తప్పా బ్యాంక్ ఖాతాలో సబ్సిడీ జమ అయినట్లు ఎలాంటి మేసేజ్ రాకపోవడంతో వారికి ఆ యూనిట్ అందకుండా పోతుంది. ఈఎస్ఎస్ కింద సుమారు 175 యూనిట్లను అందజేసేవారు. ఫొటోగ్రఫీ, టెంట్ హౌజ్, భవన నిర్మాణ రంగం, ఇటుకల తయారీ ఇలా అనేర రకాల స్వయం ఉపాధిని కల్పించి సబ్సిడీని అందించే వారు. 60 శాతం ప్రభుత్వం ట్రైకార్ ద్వారా ఐటీడీఏను బ్యాంక్‌లకు నిధులు ఇవ్వగా 30 శాతం సబ్సిడీ ఉండగా పది శాతం లబ్ధిదారుడు చెల్లించే విధంగా ఈఎస్ఎస్ నడిచేది. గత ఐదేళ్ల నుంచి ఈఎస్ఎస్‌కు ఒక్క రూపాయి కూడా బడ్జెట్‌ను కేటాయించడం లేదు. 2023 ఆగస్టు 19వ తేదీన మంజూరు అయిన నిధులు సైతం లబ్ధిదారుడి అకౌంట్లలో పడలేదు. 2022–23లో 6443 యూనిట్లు ఇచ్చేందుకు ప్రణాళికలను సిద్ధం చేశారు. ప్రభుత్వం ఎలాంటి బడ్జెట్ కేటాయించకపోవడంతో ఎంపికైన వారికి సైతం ఒక్క రూపాయి కూడా రాలేదు. ఇక 2023–24, 2024–25లో ఒక్క యూనిట్ కూడా మంజూరు చేయకపోవడం గమనార్హం. ఐటీడీఏను ప్రభుత్వాలు ఎలాంటి నిధులు స్వయం ఉపాధి కింద ఇవ్వకుండా మరుగున పడేసింది. దీంతో గిరిజన ప్రజలు నిరాశకు గురయ్యారు. నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం అయినా గిరిజనుల్లో వెలుగు నింపుతుందా అనే అనుమానాలు తావిస్తున్నాయి.

వేట పరికరాలు స్వాధీనం

- పలు గ్రామాల్లో అటవీశాఖ అధికారుల తనిఖీ



మాట్లాడుతున్న ఎఫ్ఆర్ఓ అబ్దుల్ రెహమాన్

ఏటూరునాగారం: మండలంలోని రాయబంధం, ఐలాపురం, మల్యాల, కొమురంభీం నగర్, రేగుల గూడెం 1, 2, మల్యాల, షాపెల్లి, చింతలపాడు గొత్తికోయగూడాల్లో అటవీశాఖ అధికారులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలువురి వద్ద నుంచి పెద్దఎత్తున ఇనుప తీగలు, ఉచ్చులు, బాణాలు, విల్లంబులు, వేటకు ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మండలకేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ అబ్దుల్ రెహమాన్ విలేకర్లతో మాట్లాడారు. అడవుల్లో కొంతమంది వేటగాళ్లు అటవీ జంతువులను క్రూరంగా వేటాడడం మానుకొని అటవీశాఖ కల్పించే ఉపాధిని పొందాలన్నారు. అటవీ జంతువులను వేటాడితే అన్ని రకాల ప్రభుత్వ ధృవీకరణ పత్రాలు, ఆధారాలను రద్దు చేయిస్తామన్నారు. ఇప్పటికైనా వన్యప్రాణుల వేటను మానుకోవాలని సూచించారు. సమావేశంలో డీఆర్ఓ ప్రహ్లాద్, నారాయణ, దయానంద్, రాజేష్, జ్యోతి, భూష, సుమలత, అశ్విని, బేస్‌క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



ములుగు: అవగాహన కల్పిస్తున్న స్టేషన్ ఫైర్ అధికారి కుమారస్వామి



ఏటూరునాగారం: అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

ములుగు: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ములుగు ఫైర్ స్టేషన్ అధికారి కుమారస్వామి సూచించారు. ఈ మేరకు అగ్రిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో బాలాజీ సినిమా థియేటర్‌లో ఫైర్ అవెర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయి, జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. వ్యక్తిగత భద్రత కోసం పాటించాల్సిన నియమాలపై డెమో ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ సుధాకర్, డ్రైవర్ కమ్ ఆపరేటర్ సురేందర్, మహేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్‌పై అప్రమత్తంగా ఉండాలి

ఏటూరునాగారం: అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ బాలికల కళాశాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం అగ్నిమాపక సిబ్బంది కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక స్టేషన్ ఆఫీసర్ సత్తయ్య మాట్లాడుతూ.. ఎల్‌పీజీ గ్యాస్ లీకేజీ జరిగినప్పుడు ఆర్పే పద్ధతులను వివరించారు. విద్య సంస్థల్లో గానీ ఎక్కడ అగ్ని ప్రమాదాలు జరిగినా వెంటనే అప్రమత్తమై ప్రాణాలను కాపాడుకోవాలని, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. ఫైర్ సెఫ్టీ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఏదైనా ప్రమాదాలు వస్తే 101కు సమాచారం ఇవ్వాలని కోరారు.

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

వెంకటాపురం(ఎం): మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ గిరిబాబు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని రామాంజాపూర్‌లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. రామాంజాపూర్‌లో 429 దరఖాస్తులు, వెంకటాపురం మండల కేంద్రంలో 498 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. 21న నల్లగుంట, లక్ష్మీదేవిపేటలో, 22న పాలంపేట, తిమ్మాపూర్‌లో, 23న బుర్గుపేటలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

రైతులకు పరిహారం చెల్లించాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేందర్

రేగొండ: అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలను శనివారం పరిశీలించి మాట్లాడారు. ఎన్నికలకు ముందు రైతులను అభివృద్ధి చేస్తామని, అధికారంలోకి వచ్చిన తర్వాత మొండి చేయి చూపారని అన్నారు. ఇప్పటి వరకు రైతులకు పూర్తిగా రుణమాఫీ, రైతుబంధు అమలు చేయలేదని విమర్శించారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేలు పరిహారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, నాయకులు బండి రమేష్, అనూష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వంట చెరుకు కోసం వృద్ధుల తిప్పలు..

- రోజు రెండు మూడు కిలోమీటర్లు నడవాల్సిందే..



మోపును నెత్తిన పెట్టుకొని వెళ్తున్న వృద్ధులు

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీకి చెందిన మొసలి లక్ష్మి, దిగిని లసుమమ్మ అనే ఇద్దరూ వృద్ధులు వంట చెరకు (పొయిల కర్రలు) కోసం పడుతున్న పాట్లను చూసి 'సాక్షి' శనివారం పలకరించింది. నాయకపు వాడకు చెందిన తాము పొయిల కర్రల కోసం ప్రతిరోజు తిప్పల పడాల్సివస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ పొయ్యి గురించి ప్రశ్నించగా మాకెవరూ ఇస్తారయ్యా అంటూ వాపోయారు. 70 సంవత్సరాల వయస్సులో ప్రతిరోజు వచ్చి ఇలా మోపెడు కర్రలు కట్ట కట్టుకొని ఇంటికి మోసుకుంటూ పోవాల్సిందే అంటూ విచారం వ్యక్తం చేశారు. రాబోయే వర్షాకాలంలో కర్రలు దొరకవు కాబట్టి కొన్ని కర్రలను ఇంట్లో దాచుకుంటామని చెప్పారు. ప్రస్తుతం ఎండ బాగా కొడుతుందని, తాగడానికి గుక్కెడు నీళ్లు కూడా దొరకడం లేదని వాపోయారు. ప్రతీ రోజు సమీప అటవీ ప్రాంతంలోకి లేదా రోడ్డుకు ఇరువైపులా విరిగి పడిన చెట్ల నుంచి కర్ర పుల్లలను తీసుకెళ్తామని చెప్పారు.

ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ములుగు: హైదరాబాద్‌లో రేపు(సోమవారం) నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీకి జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని జిల్లా ఉద్యమకారుల ఫోరం ప్రధానకార్యదర్శి చంటి భద్రయ్య పిలుపునిచ్చారు. ఈ మేకు జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట శనివారం ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ.. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు గుర్తింపు కార్డు, 250 గజాల ఇంటి స్థలం, 2500 పింఛన్, బస్‌పాస్, ట్రెయిన్‌పాస్, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమాకారుల మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి, ఉద్యమకారులు కొండి రమేష్, నర్ర భద్రయ్య, జాజ నర్సింహులు, చిగురు దేవేందర్, అన్న సాంబయ్య, రెడ్డి సంధ్యా, యాస పూలమ్మ, కమలమ్మ, సామ సరోజన, ఉపేంద్ర, సమ్మక్క, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



కాటారం: పోషకాహారం ప్రాముఖ్యతను వివరిస్తున్న సూపర్‌వైజర్ వీణ



టేకుమట్ల: అన్నప్రాసన చేస్తున్న సిబ్బంది



మల్హర్: అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ రాధిక

- సీడీపీఓ రాధిక

మల్హర్: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఐసీడీఎస్ మహదేవపూర్ సీడీపీఓ రాధిక అన్నారు. మండలంలోని తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. అనంతరం ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసాన, రెండు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం, కిషోర బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, వైద్యాధికారి వినయ్‌భాస్కర్, అంగన్‌వాడీ సూపర్ వైజర్, టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి

కాటారం: గర్భిణులు, బాలింతలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఐసీడీఎస్ గంగారం సెక్టార్ సూపర్‌వైజర్ వీణ అన్నారు. కాటారం మండలం గంగారం నాలుగో అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. పోషకాహారం, రక్తహీనత, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు హ్యాండ్‌వాష్‌పై అవగాహన కల్పించారు. పోషక ఆహారపదార్థాలు తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సునీత, ఏఎన్ఎం మనోరమ, ఆయా పద్మ, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

టేకుమట్ల: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ తిరుపతమ్మ అన్నారు. శనివారం మండలంలోని సోమనపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడలో భాగంగా గర్భిణులు, పిల్లల ఎత్తు, బరువును కొలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు రక్తహీనత బారిన పడకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం చేశారు.

నీచ రాజకీయాలు మానుకోవాలి



పరామర్శిస్తున్న ధనసరి సూర్య, రవిచందర్

ములుగు: నీచ రాజకీయలు చేయడాన్ని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మానుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర యూత్ కార్యదర్శి ధనసరి సూర్య, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ హెచ్చరించారు. ములుగు మండలం బండారుపల్లికి చెందిన బిళ్ల రవళి కుటుంబాన్ని శనివారం వారు పరామర్శించారు. అనతంతరం వారు మాట్లాడుతూ.. శుక్రవారం ఉదయం ములుగు మండలం బండారుపల్లికి చెందిన బిళ్ల రవళి గర్భంలోనే శిశువు మృతిచెందిన విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి విచారణ కమిటీ వేసి న్యాయం చేస్తామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే అదే రోజు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని సైతం వేశారని అన్నారు. అది తెలియకుండా కొంతమంది తప్పుడు ప్రచారాలు చేసి కాంగ్రెస్ పార్టీ, మంత్రి సీతక్కపై బురదజల్లే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ పత్రికలో వచ్చిన వార్త విషయంపై పూర్తిగా ఆరా తీయకుండా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ఆరోపణలు చేయడం బాధాకరం అని అన్నారు. ఇదే వార్తను సాక్షి దినపత్రికలో కూలంకషంగా ఉన్నది ఉన్నట్లుగా రాశారని గుర్తు చేశారు.

రజతోత్సవ సభకు తరలిరావాలి

- మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

గోవిందరావుపేట: వరంగల్‌లో ఈనెల 27న నిర్వహించే రజతోత్సవ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శనివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ హరిబాబు హాజరై మాట్లాడారు. 2021 ఏప్రిల్ 27న కేసీఆర్ పదవికి రాజీనామా చేసి పార్టీని స్థాపించి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపాటి కృష్ణ, ఆలూరి శ్రీనివాస్‌రావు, వెలిశాల స్వరూప, హనుమంతరావు, మహన్ రాథోడ్, భూరెడ్డి మధు, బత్తుల రాణి, చుక్క గట్టయ్య, రమేష్, శ్రీనివాస చారి, లింగయ్య, కొంరయ్య, రాజశేకర్, వెంకట్రాం, అంజమ్మ, ఇంద్రారెడ్డి, రాజాలు, ఐలయ్య, వెంకన్న, కనకయ్య, సతీష్ రెడ్డి, పున్నం, మోహన్, ప్రకాశ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ



ములుగు రూరల్: రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసి లూటీ చేసింది కల్వకుంట్ల కుటుంబమని తెలంగాణ ఉద్యమాకారుల రాష్ట్ర కమిటీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ ఆరోపించారు. ఈ మేరకు శనివారం జిల్లాకేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో నిర్వహించిన సమావేశంలో దళారి వ్యాపార పార్టీల నుంచి రాష్ట్రాన్ని కాపాడుదాం.. అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో ఫోన్ ట్యాపింగ్‌లు, భూదందాలు చేస్తూ ప్రజలపై నిర్బంధం మోపారని అన్నారు. తెలంగాణ ఉద్యమసమయంలో చేపట్టిన ధర్నా చౌక్‌ను మూసి వేసి, నిషేదాజ్ఞాలు అమలు చేశారని అన్నారు. అశోక్, ఇనుముల సుధాకర్, మంకిడి రమేష్, మీసాల చంద్రయ్య పాల్గొన్నారు.